# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

బుధవారం 29, మార్చి 2023 | 8 పేజీలు




## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

2 లో..





**రంజాన్ వేళలు**

ఇఫ్తార్ సా॥ 06 : 53

సహర్ ఉ॥ 04 : 58



..సహాయం కోసం వెళితే కోరిక తీర్చమన్నాడు
..రాత్రికి అమ్మాయిని పంపించాలని బ్లాక్‌మైయిల్?
..మొన్న రాజయ్య, నేడు దుర్గం చిన్నయ్య
..తాజా వివాదంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే చిన్నయ్య
..ఆయనపై ఓ మహిళ తీవ్ర ఆరోపణలు
..అమ్మాయిల్ని పంపించాలని వేధింపులకు గురి చేసినట్లు ఆడియో విడుదల





2 లో..

# బిఆర్ఎస్ ఎమ్మెల్యేకు మహిళా తాపం



(స్టేషన్‌ఘన్‌పూర్
ఎమ్మెల్యే రాజయ్య పై ఓ సర్పంచ్ లైంగిక ఆరోపణలు చేసిన విషయం మరవకముందే తాజాగా మరో ఎమ్మెల్యే పై లైంగిక ఆరోపణలు వచ్చాయి. బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై ఓ యువతి పలు ఆరోపణలు చేసింది. తమను నమ్మించి మోసం చేశాడని, తమ వద్ద డబ్బు తీసుకుని జైలుకు పంపిచాడని ఆరోపించారు. ఎమ్మెల్యే నుంచి తనకు ప్రాణహాని ఉందని పేర్కొంది. ఆమె ఒక వీడియోను కూడా విడుదల చేసింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది)





--జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

విద్యార్థులు పట్టుదలతో చదివి ఎంచుకున్న

# లక్ష్యాన్ని సాధించాలి

7 లో..

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**
విద్యార్థులు పట్టుదలతో విద్యనభ్యసించి ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు చిత్తశుద్ధి, క్రమశిక్షణతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.

పెరుగుతున్న ధరలతో సామాన్యులు

# అతలాకుతలం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
పెరుగుతున్న వస్తువుల ధరలతో సామాన్య ప్రజలు అతలాకుతలం అవుతున్నారని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. నిర్మల్ నియోజకవర్గంలోని మామడ మండల కేంద్రంలో మంగళవారం రోజు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ జిల్లా ఇంచార్జి గంగాధర్‌గౌడ్, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలిరావడంతో మామడ మండల కేంద్రం అంతా గులాభిమయంగా మారింది.



- మోయలేని భారంగా ఎల్పీజీ
- బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

వివరాలు 2 లో..



ప్రభుత్వ వైద్యశాలల నిర్మాణ పనులను త్వరగా

# పూర్తి చేయాలి

2 లో..

**ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :** ప్రజలకు వైద్య సేవలను మరింత వేగంగా మెరుగ్గా అందించేందుకు వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైద్య కళాశాలల నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు.

# పెరుగుతున్న ధరలతో సామాన్యులు అతలాకుతలం

**మొదటి పేజీ తరువాయి :** ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలందరూ పార్టీని మరింత బలోపేతం చేసేదిశగా ముందుకు వెళ్లాలన్నారు. దేశంలో ఎక్కడాలేనివిధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. ప్రజల గురించి ఎంతో గొప్పగా ఆలోచించే వ్యక్తి మనకు ముఖ్యమంత్రిగా ఉండడం మనందరి అదృష్టమన్నారు. కార్యకర్తలందరూ సమిష్టిగా కృషిచేసి మరోసారి పార్టీకి అఖండ విజయం అందించాలని కోరారు. రైతు సంక్షేమ పథకాలతో గత తొమ్మిదేళ్లలో రాష్ట్రంలో వరిసాగు రెట్టింపయ్యిందన్నారు. వృద్దులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులకు ప్రతీనెల పెన్షన్, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా పేదింటి ఆడబిడ్డలకు పెండ్లి కానుక



కేసీఆర్ ప్రభుత్వమే ఇస్తోందని తెలిపారు. అర్హులం దరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. రైతుల, సామాన్య ప్రజల ఆదాయాన్ని పెంచేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుండగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం అన్ని వస్తువుల ధరలను పెంచుతూ సామాన్యులపై మోయలేని భారాన్ని మోపుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ ప్రజలు ఇబ్బందులకు గురికావద్దనే ఉద్దేశంతో ప్రతీ ఇంటికి గ్యాస్ కనెక్షన్లు అందజేసి కట్టెల పొయ్యి నఉంచి విముక్తి కలిగిస్తే కేంద్రంలోనఇ బీజేపీ ప్రభుత్వం అడ్డగోలుగా గ్యాస్ సిలెండర్ వెలిగించి వంట చేయాలంటేనే భయ పడు తున్నారని చెప్పారు. పెరుగుతున్న నిత్యా వసర వస్తువుల ధరలతో ప్రజలుతీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్ధరలతో



వాహనదారులు అల్లాడి పోతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ వైద్యశాలల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి :** మంగళవారం హైదరాబాద్ నుండి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఆరోగ్య కార్యదర్శి, ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 9 జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఎమ్మెల్యేలతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను వేగవంతంగా అందించేందుకు అవసరమైన వైద్యులు సిబ్బంది సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం చేపట్టిన వైద్య కళాశాలల భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి విద్యా సంవత్సరం తరగతులను ప్రారంభించేందుకు సిద్ధం చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదవేరావు జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్పాయి, ఆసిఫాబాద్, సిర్పూర్ ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కోనేరు కోనప్ప, సంబంధిత శాఖల అధికారులు సమీక్షలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రం సమీపంలోని అంకుసాపూర్లో నిర్మితమవుతున్న వైద్య కళాశాల భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, ఈ విద్యా సంవత్సరంలో తరగతులు నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామని, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనులు పూర్తి చేసే విధంగా కృషిచేస్తామని తెలిపారు. ఆజతీయ మెడికల్ కౌన్సిల్ జారీచేసిన నియమాల ప్రకారం అన్ని ఏర్పాట్లు సౌకర్యాలు కల్పించేందు ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధుల సహకారంతో చర్యలు తీసుకొని పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళా సంక్షేమం కోసం చేపట్టిన ఆరోగ్య మహిళా కారనక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసే దిశగా అధికారుల సమన్వయంతో కృషిచేస్తున్నామని, కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన శిబిరాలు విజయవంతంగా కొనసాగుతున్నా యని, శిబిరాలకు వచ్చే ప్రజలకు పరీక్షలు నిర్వహించి మందులు, అవసరమైన వారికి రీడింగ్ అద్దాలతో పాటు ప్రెస్క్రిప్షన్ అద్దాలు అందించేందుకు చర్యలు తీసు కుంటున్నామని తెలిపారు. గుండెపోటు నియంత్రించేందుకు ప్రభుత్వం చేపట్టిన సీపీఆర్పై జిల్లాలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రామకృష్ణ, వైద్య కశాశాల అధికారులు, సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యేకు మహిళా తాపం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి :** బిఆర్ఎస్ ఎమ్మెల్యేకు ఏమైంది. అందమైన ఆడవాళ్ళు కనపడితే ఆగలేకపోతున్నారా? వయసు మీద పడ్డా కోరికలు గుర్రాలై మహిళల తాపంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారా.. అంటే నిజమే నేమో అనే అనుమానం కలుగకపోదు. ఈ మధ్య కాలంలో స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే రాజయ్యపై ఓ సర్పంచ్ లైంగిక ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ సంఘటన మరవకముందే తాజాగా మరో ఎమ్మెల్యేపై లైంగిక ఆరోపణలు వచ్చాయి. బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై ఓ మహిళా తీవ్ర ఆరోపణలు చేశారు. తమను ఎమ్మెల్యే నమ్మించి మోసం చేశాడని.., అమ్మాయిల్ని పంపిచమని టార్చర్ చేశారని ఆరిజన్ పాల సంస్థలో పార్ట్నర్గా వ్యవహరిస్తున్న శైలజ అనే మహిళ ఆరోపించారు. ఆయన చెప్పిన పనిచేయలేదని కక్షగట్టి తప్పుడు కేసులు పెట్టించి తమను అరెస్టు చేయించాడని పేర్కొంది. అంతేకాకుండా ఆమె ఓ ఆడియో, వీడియోతో పాటు కొన్ని వాట్సప్ చాటింగ్లను ఆమె మీడియాకు విడుదల చేశారు. దీంతో ఎమ్మెల్యేలు కామ కోర్కెలపై తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా దుమారం రేపుతోంది.

**--మా పైనే తప్పుడు కేసులు పెట్టారు..**

'నేను ఆరిజన్ డైరీలో పార్ట్నర్గా ఉంటున్నాను. బెల్లంపల్లి ఎమ్మెల్యే మమ్మల్ని నమ్మించి మా మనీ తీసుకొని తిరిగి మాపైనే తప్పుడు కేసులు పెట్టి రిమాండ్కు పంపిచాడు అంటూ యువతి ఆడియోలో ఆవేదన వ్యక్తం



చేసింది. బెల్లంపల్లిలో తమ బ్రాంచ్ ఓపెనింగ్ సందర్భంగా దుర్గం చిన్నయ్యను ఫస్ట్ టైం కలిశామని, కావాల్సిన సాయం చేస్తామంటే తాను చెప్పిన పర్సన్కు మా కంపెనీలో షేర్ కూడా ఇచ్చాం. బిజినెస్ మీటింగ్ కోసం ఆయన్ను ఎమ్మెల్యే క్వార్టర్స్లో రెగ్యూలర్గా కలిసేవాళ్ళం అంటూ వివరించారు. ఓ రోజు తమ కంపెనీలో పనిచేసే అమ్మాయి కూడా ఎమ్మెల్యే క్వార్టర్స్కు వచ్చిందని, ఆమెను చూసిన ఎమ్మెల్యే ఆ తర్వాత కాల్ చేసి ఆ అమ్మాయిని పంపిస్తారా అని అడిగినట్లు పేర్కొంది. ఆ అమ్మాయి అలాంటిది కాదు. మేము ఇలాంటివి చేయలేమని చెప్పాం. ఎవరో ఒక అమ్మాయిని పంపిచాల్సిందేనని లేకపోతే తరువాత మీ ఇష్టం అంటూ ఎమ్మెల్యే బెదిరించాడని, దీంతో చేసేదేం లేక తెలిసిన వాళ్ల ద్వారా బ్రోకర్ల నెంబర్లు ఆయనకు పంపగా వాళ్లతో ఆయన టచ్లో ఉన్నారని తెలిపింది. తరువాత మీటింగ్ ఉందని దళితబంధు సమావేశమని మళ్లీ ఒకసారి మమ్మల్ని పిలిపించి ఆల్కహాల్ ఏర్పాటు చేశాడని, తనను తాగించేందుకు బలవంతం చేశాడని, దీంతో తను అక్కడి నుంచి వెళ్లిపోయానని ఆడియోలో పేర్కొంది.

**--మా దగ్గర అన్నీ ఆధారాలు ఉన్నాయి...**

మా దగ్గర డబ్బులు వాడుకొని.., పర్సనల్గా వాడుకొని బ్లాక్ మెయిల్ చేశాడు. ఓ రోజు మమ్మల్ని బెల్లంపల్లిలోని ఆయన ఇంటికి పిలిచి... తరువాత అక్కడున్న పోలీసులకు అప్పగించాడు. మూడు రోజులు పోలీసు స్టేషన్లో పెట్టించి మాపై ఏమేవో కేసులు పెట్టించారు. మాకే సంబంధం లేదని పోలీసులకు చెబితే... ఎమ్మెల్యేతో మాట్లాడుకోండని వాళ్లు చెప్పారు. ఆ తర్వాత రిమాండ్కు పంపిచారు. బయటకు వచ్చిన తర్వాత కూడా మళ్లీ రెండు కేసులు పెట్టారు. తప్పుడు కేసులకు సంబంధించి మా దగ్గర అన్నీ ఆధారాలు ఉన్నాయి. వీటిని చూపిస్తుంటే కూడా పోలీసులు.. మాకు ఇవ్వన్నీ సంబంధం లేదన్నట్లు మాట్లాడుతున్నారు. ఎమ్మెల్యే అనుచరులు సంతోష్, శ్రీకాంత్, రమణ మమ్మల్ని ఫాలో అవుతున్నారు. దుర్గం చిన్నయ్య, వాళ్ల మనుషుల నుంచి నాకు ప్రాణహాని ఉంది. నాకు మీ సపోర్టు కావాలి. నన్ను మీరే ఈ సమస్యను బయటకు తీసుకురావాలని శైలజ ఆడియోలో విజ్ఞప్తి చేశారు.

**...ఆరోపణలు అవాస్తవం: దుర్గం చిన్నయ్య...**



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



**మొదటి పేజీ తరువాయి :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక బంగల్పేట్లో ఏర్పాటుచేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రోజు జిల్లా కలెక్టర్ వరుణ్రెడ్డి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య మహిళా కేంద్రాలకు వచ్చే మహిళలకు అన్ని పరీక్షలను టీ డయాగ్నోస్టిక్ ద్వారా చేయించాలని, పూర్తి చికిత్సను అందించాలని కలెక్టర్ వైద్య సిబ్బందికి సూచించారు. 8 రకాలైన ఆరోగ్య సమస్యలకు సంబంధించిన చికిత్సలను అందించాలని, అవి సూక్ష్మ పోషక లోపాలు, శారీరక బరువు నిర్వహణ, క్యాన్సర్ స్క్రీనింగ్, రొమ్ము క్యాన్సర్, మోనోపాజ్ నిర్వహణ, మూత్రనాల ఇన్ఫెక్షన్, రుతుస్రావ సమస్యల నిర్వహణ, సుఖ వ్యాధులు మొదలైనవి సమర్థవంతంగా నిర్వహించడానికి ప్రధాన శాఖలు ఆరోగ్య, మెప్మా, మార్కెటింగ్, డిఆర్డిఎ, పట్టణ మున్సిపాలిటీల శాఖల సమన్వయంతో మహిళలు ఉపయోగించుకునేవిధంగా చూడాలని వైద్య సిబ్బందికి కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఆర్ఎఫ్ టీమ్‌లు సత్వర సేవలు అందించాలి

## -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్, ప్రభాతవార్త: ప్రకృతి వైపరీత్యాల సందర్భంలో ఎన్డీఆర్ఎఫ్ టీమ్‌లు సత్వర సేవలు అందించాలని, ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ అన్నారు. ఆదిలాబాద్ కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రిజ్వాన్ భాషా షేక్, ఎన్ నటరాజ్, ట్రైనీ సహాయ కలెక్టర్ పి.శ్రీజ, ఆర్డీఓ రమేశ్ రాథోడ్, కమాండర్‌లు ఉన్నారు.

# వీఓఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలి

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



వీఓఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు లింగంపల్లి వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని స్థానిక ఐబీ ఆవరణలో లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం, హాజీపూర్ మండలాల వీఓఏల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఓఏలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలన్నారు. అదే విధంగా రూ.10లక్షల ఆరోగ్య భీమా, సెర్ఫ్ నుంచి ఉద్యోగ గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. అర్హులైన వీఓలను సీసీలుగా ప్రమోషన్ ఇచ్చి కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మంచిర్యాల నియోజకవర్గ వీఓఏల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు, వీఓఏలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# అడెల్లిపోచమ్మ ఆలయ హుండీ లెక్కింపు



**సారంగాపూర్, ప్రభాతవార్త :**
నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలో ప్రసిద్ధిచెందిన పుణ్యక్షేత్రం అడెల్లి శ్రీ మహాపోచమ్మ ఆలయ హుండీని మంగళవారం రోజు ఆలయ ఈవో రంగు రవికిషన్ ఆధ్వర్యంలో లెక్కింపు నిర్వహించారు. ఆగాది సందర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి చెల్లించిన ముడుపులను లెక్కించగా 37,97,545 లక్షల నగదు ఆదాయం, 290 గ్రాముల మిశ్రమ బంగారం, 6.20 గ్రామల మిశ్రమ వెండి వచ్చిందని ఆలయ ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అట్ల మహిపాల్‌రెడ్డి, ఆలయ చైర్మెన్ ఐటి చందు, స్థానిక సర్పంచ్ సుచరిత రాజేశ్వర్, మాధవ్‌రావు, కార్యదర్శి ప్రేమలత, సీనియర్ అసిస్టెంట్ రమణరావు, పూజారి శ్రీనివాస్‌శర్మ, ఆలయ ధర్మకర్తలు, ఆలూర్, కౌట్ల, వివిధ గ్రామాల సేవకులు పెద్దలు పాల్గొన్నారు.

## ముక్తాదేవి అనుగ్రహంలో భక్తులు

**ముథోల్, ప్రభాతవార్త :**



ముథోల్ గ్రామ దేవతైనా ముక్తాదేవి ఆలయంలో దేవి విగ్రహ ప్రతిష్టించి సంవత్సరమైన సందర్భంగా మంగళ వారం రోజు దేవి అనుగ్రహం పొందడానికి భక్తులు బారులుతీరారు. మహిళలు పెద్దలు, వేకువజామునే హారతులతో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. వార్షికోత్సవం పురస్కరించుకుని ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దేవి దర్శనానంతరం భక్తులు అన్నదానాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక బడ్జెట్ పై సమావేశం

**నేరడిగొండ,ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని పీఏసీఎస్ అధ్యక్షులు కిషోర్ లావాదేవీలకు సంబంధించిన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. 2022 అక్టోబర్ 1 నుంచి 2023 మార్చి 27వ తేదీ వరకు చేపట్టిన ఖర్చులు ఆమోదించడం గురించి చర్చించారు. అంతేకాకుండా దీర్ఘకాలిక, వ్యక్తిగత రుణాల వసూలు చేయడానికి గురించి, అంతేకాకుండా రుణాలు ఇవ్వడం వరకు చర్చించుకోవడం జరిగింది. 2023-24వ వార్షిక బడ్జెట్ సంబంధించిన వివరాలు చర్చించుకోవడం జరిగింది. ఆడిట్ నివేదికలో 2023కు సంబంధించిన నివేదికలు వివరించారు. ఇతర అంశాలు అధ్యక్షత సమక్షంలో చర్చించారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు సాల్లి కిషోర్, డైరెక్టరుల సంజీవ్, వసంత్‌రావు, సీఈఓ నాగభూషణ్, కార్యదర్శి కత్తి, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన

**నేరడిగొండ, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని లక్కంపూర్ బాలికల ఆశ్రమ పాఠశాలలోని బాలికల్లో రక్తహీనత, ఆహారం వ్యక్తిగత పరిశుభ్రతల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సీడీపీఓ సౌందర్య మాట్లాడారు. ఆహారం సరైన పద్ధతిలో తీసుకోవాలని, అంతేకాకుండా ఆహారం తీసుకునే ముందు పరిశుభ్రత పాటించాలని చెప్పారు. పరిశుభ్రత పాటించకపోతే అనేకమైన వ్యాధులు వ్యాపిస్తాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ సౌందర్య, ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్, హెచ్ఓ హరికుమార్, పోషణ్ అభియాన్ శివాజీ, సూపర్‌వైజర్ మంజుల, పాఠశాల సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## మొగడ్‌దగడ్ చేరుకున్న పల్లకి

**కౌటాల, ప్రభాతవార్త,**
మండలంలోని తుమ్మిడిహెట్టి శ్రీ కార్తిక మహారాజ్ ఆలయంలోని సీతారాముల ఉత్సవమూర్తుల ఊరేగింపు పల్లకి మంగళవారం మండలంలోని మొగడ్‌దగడ్ గ్రామానికి చేరుకుంది. గ్రామానికి చేరుకన్న సీతారాముల ఉత్సవ మూర్తులకు భక్తులు మంగళహారతులతో, భక్తి శ్రద్ధలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సునారికారి రాజేష్ ఎన్నిక

**ఖానాపూర్, ప్రభాతవార్త :**



నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని రాష్ట్ర తొమ్మిదవ మహాసభలు మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఈనెల 25,26,27 తేదిలలో నిర్వహించారు. ఈ రాష్ట్ర మహాసభలలో ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సునారికారి రాజేష్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామీద నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్న ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు టి.శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్దన్, రాష్ట్ర కార్యవర్గాన్నికి ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నాయని కార్మికుల హక్కుల కోసం పోరాటం చేస్తామన్నారు.

## ఘనంగా విద్యా స్కూల్ అన్యువల్ డే

**సారంగాపూర్, ప్రభాతవార్త :**



సారంగాపూర్ మండల కేంద్రంలోని విద్యాస్కూల్ అన్యువల్ డే కార్యక్రమాన్ని మంగళవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు హాజరై పిల్లలకు భవిష్యత్తుపై, విద్యపై ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రమేష్, ప్రిన్సిపాల్ నవీన్‌కుమార్, నర్సింగ్‌రావు, పిల్లల తల్లితండ్రులు, డ్యాన్స్ మాస్టర్ ధన్‌రాజ్, నిహారిక ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పిల్లల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**బోథ్, ప్రభాతవార్త:**



బోథ్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా వామన్‌రావ్ దేశ్‌పాండే, సెక్రటరీ పండ్రం శంకర్‌లను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షులుగా రూపేందర్ సింగ్, జాయింట్ సెక్రటరీ దమ్మా పాల్, ట్రెజరర్ ఆడెపు హరీష్, స్పోర్ట్స్ కుమ్మరి విజయ్‌ను ఎన్నుకోవడం జరిగిందని ఎలక్షన్ అధికారి కె. సుభాష్ తెలిపారు. ఈసందర్భంగా కార్యవర్గ సభ్యుల ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కోర్టు బార్ అసోసియేషన్ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## ప్రజలెవరూ కంటిచూపుతో బాధపడొద్దు

**నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :**



కంటి సమస్యలతో ప్రజలెవరూ ఇబ్బంది పడకూడదని, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకుని మందులు, అవసరమైన వారికి కళ్ల అద్దాలను పంపిణీ చేయడం జరుగుతుందని కౌన్సిలర్లు అడప విజయలక్ష్మి పోశెట్టి, గంగ్రత్ రమణలు అన్నారు. మంగళవారం రోజు నిర్మల్ జిల్లా కేంద్రంలోని చింతకుంట వాడల కాలనీలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని వారు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ కంటి చూపు సమస్యలతో బాధపడేవారు కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ధర్మారం పోచమ్మ ఆలయంలో షెడ్ నిర్మాణానికి భూమిపూజ

**లక్ష్మణచాంద, ప్రభాతవార్త :**



లక్ష్మణచాంద మండలంలోని ధర్మారం గ్రామంలో గల మహా పోచమ్మఆలయంలో షెడ్ నిర్మాణానికి రూ.20 లోల రూపాయలు మంజూరయ్యాయి. మంగళవారం రోజు షెడ్ నిర్మాణానికి డిసిసిబి వైస్ చైర్మెన్ రఘునందన్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డిసిసిబి వైస్‌చైర్మెన్ రఘునందన్‌రెడ్డి, జడ్పిటిసి ఓస రాజేశ్వర్, ఎంపిపి అద్యాల పద్మ రమేష్, ధర్మారం గ్రామ సర్పంచ్ కుర్ర రాజేందర్ రెడ్డి, ఎంపిటిసి తిప్పని రాజేశ్వర్, బిఆర్ఎస్ మండల యూత్ ప్రసిడెంట్ మల్లెల సుమన్ యాదవ్, కాంట్రాక్టర్ సురేష్‌రెడ్డి, ధర్మారం విడిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల తనిఖీలు

**భైంసారూరల్, ప్రభాతవార్త :**



భైంసా మండల కేంద్రంలోని దేగాం బ్రిడ్జి వద్ద వాహనాలు తనిఖీ చేశారు. ఏఎస్ఐ గంగారాం నాయక్ మాట్లాడుతూ వాహనదారులు పత్రాలను పరిశీలించి సరైన పత్రాలు లేని వారికి జరిమానా విధించారు. ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులకు తప్పనిసరిగా ఆర్సీ, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సురెన్స్ ఉండాలన్నారు. ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడపాలన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి అడ్డాగా నస్పూర్ మున్సిపాలిటీ

-బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్

నస్పూర్, ప్రభాతవార్త



అవినీతికి అడ్డాగా నస్పూర్ మున్సిపాలిటీ మారిందని బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ తెలిపారు. మంగళవారం మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలపై వేల మందితో మున్సిపాలిటీ ముందు నిరసన వ్యక్తం చేసి మున్సిపల్ కమిసనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ నస్పూర్ మున్సిపాలిటీకి కోట్లాది రూపాయల ఆదాయం ఉన్న అభివృద్ధికి మాత్రం చేయడం లేదన్నారు. మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో త్రాగు నీటి సమస్య, డ్రైనేజ్ సమస్యలు పట్టడం లేదన్నారు. మున్సిపాలిటీలో శాశ్వత డంపింగ్ యార్డ్ లేకపోవడంతో కాలనీలో చెత్త పేరుకుపోయి దుర్వాసనతో ప్రజలు శ్వాసకోశ వ్యాధులతో అల్లాడుతున్న ప్రభుత్వంలో మాత్రం చలనం లేదని, ఇక్కడి సింగరేణి నిధులతో సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాలకు తరలించి అక్కడ అభివృద్ధి పనులు చేపట్టిన మన ఎమ్మెల్యే ఇక్కడి టిబిజికెఎస్ నాయకులు మాత్రం నిధుల మళ్లింపు మాత్రం అడ్డుకోవడం లేదన్నారు. సిసిసి కార్నర్, శ్రీరాంపూర్ బస్టాండ్ వద్ద ప్రజా మరుగుదొడ్లు నిర్మించాలని, ఇప్పటికైని ఎమ్మెల్యే, టిఆర్ఎస్ కౌన్సిలర్లు అవినీతికి పాల్పడకుండా మున్సిపాలిటీలో ఉన్న త్రాగు నీరు, డ్రైనేజ్, డంపింగ్ యార్డ్, రోడ్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ అగల్‌డ్యూటి రాజు, ఆనంద్ కృష్ణ, రజినిష్ జైన్, మోటపలుకుల తిరుపతి, జోగుల శ్రీదేవి, పిట్టల రవి, ఈర్ల సదానందం, సమ్రాజ్ రమేష్, మిట్టపల్లి మొగిలి, కర్రే చక్రి, తిప్పని భీమయ్య, రవనవెని శ్రీనివాస్, సిరికొండ రాజు, కడాసు భీమన్న, స్వప్న రెడ్డి, అడిచెర్ల రూపదేవి, కొండ వెంకటేషన, తారల విజయ్, రాజలింగు, పాషా, తాదురి మహేష్, బుద్దే మహేశ్వరి, రవి కొరేపు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం కల్పించడం కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

హాజీపూర్, ప్రభాతవార్త



పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొలంగూడ గ్రామంలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మంచిర్యాల ఏసిపి తిరుపతి రెడ్డి ఆధ్వరనయంలో మంచిర్యాల రూరల్ సీఐ సంజీవ్, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది మొత్తం 20మందితో కలిసి ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించారు. సిఐ సంజీవ్ ప్రజలతో మాట్లాడి కొలంగూడ వాసుల సమస్యల గురించి అడిగి తెలిసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ సంజీవ్ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ కలిగి ఉండాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఉండి ఏదైనా ప్రమాదం జరిగిన సమయంలో ఇన్సూరెన్స్ వర్తించదని , ఇన్స్‌రెన్స్ గడువు ముగియాక ముందే దానిని రెనివల్ చేపించుకోవాలని సూచించారు. పిల్లలను చదివించాలని, బాల్య వివాహాలు చేయడం, చదువు మానిపించి పనులకు పంపడం చేయకుడదు అని తెలిపారు. సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, స్వీయ రక్షణకు, నేర నియంత్రణలో సీసీ కెమెరాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. మీ గ్రామంలో ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే పోలీస్ లేదా డయల్ 100 కు ఫోన్ చేసిన వెంటనే చర్యలు చేపడతామన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాజీపూర్ ఎస్ఐ ఉదయ్ కిరణ్. సీసీసీ నస్పూర్ ఎస్ఐ రవి కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జల వనరులను సంరక్షించుకోవాలి

-ఓ యూ రిటైర్డ్ ప్రొఫెసర్ పురుషోత్తం

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



నీరు లేనిదే ఏ జీవి అయినా బ్రతకడం కష్టమని సాధ్యమని ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్, పర్యావరణవేత్త పురుషోత్తం రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక పోటీలు, సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "నీరు పారిశుద్ధ్యంలో సమస్యల సాధనలో మార్పును వేగవంతం చేద్దాం" అనే అంశం పై మానవ జీవితంలో ముఖ్యమైందన్నారు. ప్రభుత్వాలు పర్యావరణ కార్యక్రమాలపై మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలు నీటి కోసం చేస్తున్న సంరక్షణ చర్యలను గురించి వివరించారు. విద్యార్థి లోకం పరిశుద్ధమైన ప్రకృతిని కాపాడటంలో కార్యకర్తలుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా.జైకిషన్ ఓజా మాట్లాడుతూ జలసంరక్షణ చర్యలలో మన కాలేజీ భాగస్వామ్యం మరువలేదన్నారు. జలసంరక్షణపై ఉపన్యాస, పోస్టర్ ప్రజంటేషన్ షార్ట్ ఫిలిం పోటీలు నిర్వహించామని తెలిపారు. ఉపన్యాసంలో హర్శవర్శిని వినీత్, యశస్విని షార్ట్‌ఫిలింలో ప్రేమ్‌కుమార్, వినీత్, అఖిల్, పోస్టర్ ప్రజేంటేషన్‌లో జ్యోతిక, సౌమ్య, మౌనికలు బహుమతులు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కో-ఆర్డినేటర్ గంగయ్య, అధ్యాపకులు కుమారస్వామి, సవిత, డా॥సురేష్, డా॥శ్రీలత, మంజుల, డా॥రాజ్‌కుమార్, శ్రీనివాస్, డా॥చంద్రశేఖర్, సంధ్యారాణి, కవిత, సత్యనారాయణ, మహేష్ కుమార్, సతీష్, విజయ్, చెన్నూర్ కళాశాల అధ్యాపకులు సర్వర్ పాషా, విద్యార్థులు, మంచిర్యాల మిమ్స్ కాలేజీ అధ్యాపకులు ఒదెలు, విద్యార్థులు, లక్షెట్టిపేట కళాశాల విదార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్ పంపిణీ

నస్పూర్, ప్రభాతవార్త

వార్షిక పరీక్షలకు హాజరు కాబోతున్న సిసిసి సింగరేణి పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు సింగరేణి పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియా జియం సింజీవ రెడ్డి, ఎస్వోటు జియం త్యాగరాజు, పాఠశాల కరస్పాండెంట్ రాజేశ్వర్ చేతుల మీదుగా ఎగ్జామ్ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు రాపోలు విష్ణువర్ధన్ రావు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సంఘం భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ అటు బడికి ఇటు బడి పిల్లలకు, పూర్వ విద్యార్థులు, సమాజానికి ఉపకరించే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని సంకల్పించి ముందుకు వెళుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి దొనికెన సమ్మయ్య, కోశాధికారి దప్పు సమ్మయ్య, ఉపాధ్యక్షులు కె.శ్యాంసుందర్ రెడ్డి, సభ్యులు కె.తిరుపతి, పి.సురేందర్, నల్ల సంపత్, ఎస్ కుమారస్వామి, గోసిక మనోజ్, ఇరుకుల్ల ప్రవీణ్, కె.కృష్ణవేణి, రేఖ ఠాకూర్, షాహిద్, పి.అశోక్, ఓ.నర్సింగం తదితరులు పాల్గొన్నారు.




# మంచిర్యాల వార్త

## ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు

హాజీపూర్, ప్రభాతవార్త



ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని హాజీపూర్ తహసిల్దార్ జాడి రాజలింగం హెచ్చరించారు. మంగళవారం మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని ముల్కల్ల గ్రామ పంచాయతీ పరిధిలోని పోచంపహాడ్ రెవెన్యూ శివారులో సర్వే నంబర్ 94లో 12 ఎకరాల ప్రభుత్వ భూమిలో ముల్కల్ల గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గుట్టు చప్పుడు అక్రమంగా రాత్రికి రాత్రే ట్రాక్టర్లు, జేసిబిల సహాయంతో భూమిని చదును చేయడంతో విషయం తెలుసుకున్న తహసిల్దార్ జాడీ రాజలింగం, ఆర్ఐ లావణ్య సర్వేయర్ మధుకర్, రెవెన్యూ సిబ్బందితో కలిసి ప్రభుత్వ భూమి పరిశీలించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించడం చట్టరీత్యా నేరమని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి ఉన్నతాధికారులకు తెలియజేశారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ భూమిని ఎవరైనా ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోడతాయని, ముల్కల గ్రామంలో కొంతమంది భూకబ్జాదారులు ఆక్రమణకు పాల్పడ్డారని సుమారు 50 మంది వరకు ఉన్నట్లు తమకు సమచారం ఉందని, రాత్రికి రాత్రే ట్రాక్టర్లు, జేసిబిల సమాయంతో భూమిని చదును చేశారని ఇట్టి వషయమై కబ్జాదారులకు హెచ్చరిక చేస్తూ 1905 చట్టం ప్రకారం భూకబ్జాలకు పాల్పడినట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబతాయని అలాగే సంబంధిత కబ్జాదారుల పైన కేసులు నమోదు చేయడం కూడా జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ భూములను ఇకపై ఎవరైనా కబ్జా సహించేది లేదని చేస్తే ఎవరైనా ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే రెవెన్యూ కార్యాలయానికి తెలపాలని కోరారు. తహసిల్దార్ వెంట ఆర్.ఐ లావణ్య, మండల సర్వేయర్ మధుకర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలి

-శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డి

నస్పూర్, ప్రభాతవార్త



సిసిసి సింగరేణి ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించి సింగరేణి సంస్థకు, పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి అన్నారు. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థులకు జియం హాల్ టికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు పదవ తరగతి తొలిమెట్టు అని తెలిపారు. పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు సంబంధించిన మెటీరియలన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జియం త్యాగరాజు, పాఠశాల కరస్పాండెంట్, పర్సనల్ మేనేజర్ రాజేశ్వర్, పాఠశాల ఇంచారజ్జ హెడ్ మాస్టర్ రాధాకృష్ణమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ సబ్సిడి రుణాల ఇంటర్వ్యూలు విడతలవారిగా జరిపించాలి

**కాంగ్రెస్ పార్టీ నాయకులు రావి శ్రీనివాస్**

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త:



కాగజ్‌నగర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సబ్సిడి రుణాల ఇంటర్వ్యూలు, విడతవారికి జరిపించాలని మంగళవారం మున్సిపల్ కమీషనర్ అంజయ్యకు కాంగ్రెస్ పార్టీ నాయకులు రావి శ్రీనివాస్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాగజ్‌నగర్ మున్సిపల్ పరిధిలో మైనార్టీ కార్పొరేషన్ నిధిఉల విడుదలకై ఈనెల 29వ తేదీ బుధవారం రోజున ఏర్పాటు చేసిన ఇంటర్వ్యూలు దాదాపు 750 అప్లికేషన్స్లు స్వీకరించారు. కావున రంజాన్ మాసం ముస్లీం సోదరులు ఒక పొద్దులు ఉంటారని తెలియజేస్తూ ఒకేరోజు ఇంటర్వ్యూలు నిర్వహించకుండా విడతల వారిగా 4,5 రోజులు జరిపించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున వారు కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నియోజకవర్గ సోషన్ మీడియా కన్వీనర్ ఎం.ఎ సద్దాం, యూత్ కాంగ్రెస్ నాయకులు కోట్టె సతీష్ ఉన్నారు.

# కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# ముగిసిన జనరల్ ప్రథమ సంవత్సరం పరీక్షలు

ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి:



కుమ్రం భీం ఆసిపాబాద్ జిల్లాలో పదకొండో రోజు జరిగిన ఇంటర్మీడియెట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ తెలిపారు. సోమవారం నాడు ప్రథమ సంవత్సరం జనరల్ కెమిస్ట్రీ, కామర్స్ మరియు ఒకేషనల్ పరీక్షలు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా జనరల్ 4387, ఒకేషనల్ 648 మొత్తం 5035 మంది విద్యార్థులకు గాను జనరల్ 4168, ఒకేషనల్ 569 మంది మొత్తం 4737 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం 298 మంది గైర్హాజరయ్యారు. కాగజ్‌నగర్ పట్టణంలోని పలు కళాశాలలను డీఈసీ బృందం పర్యవేక్షించింది. పరీక్షల్లో విద్యార్థుకు అందిస్తున్న సేవల గురించి పరిశీలించారు. రికార్డులు సకాలంలో నమోదు చేస్తూ, ఎప్పటిప్పుడు గైర్హాజరు విద్యార్థుల బార్‌కోడ్ స్కానింగ్ పూర్తి చేయాలని సూచించారు. పరీక్షల నిమిత్తం ఏర్పాటు చేసిన 20 పరీక్ష కేంద్రాలలో వైద్య సిబ్బంది, బందోబస్తు పోలీసు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలు పర్యవేక్షించడానికి డీఈసీ బృందం 1, ఫ్లయింగ్ స్క్వాడ్ త్రిసభ్య టీం, 4 గురు సిట్టింగ్ స్క్వాడ్‌లు పర్యవేక్షించినట్లు తెలిపారు. పరీక్షల నివేదికలను ఇంటర్ బోర్డుకు పంపించినట్లు తెలిపారు.

## ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

కాగజ్‌నగర్,ప్రభాతవార్త:



ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రజాలైఫ్ కేర్ ఆసుపత్రిలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 33 మందిని పరీక్షించగా అందులో 12 మందికి ఆపరేషన్‌లు అవసరమని వారికి విడతల వారిగా ఆపరేషన్‌లు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. అలాగే ప్రతీ ప్రతీ మంగళవారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, కంటి శుక్లాలు ఉన్నవారు, కంటి చూపు మందగించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు అన్నారు.

## కార్మికుల సమావేశం

సిర్పూర్(టి),ప్రభాతవార్త:



మండలంలోని పెద్దబండ ఫారెస్టు నర్సరీలో కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్ మాట్లాడుతూ ఫారెస్టు నర్సరీ కార్మికులు అనేక సంవత్సరాల నుండి చాలీచాలనీ వేతనాలు తీసుకుంటూ శ్రమ దోపిడికి గురవుతున్నారని అన్నారు. అయినప్పటికి నర్సరీలో మొక్కలను పెంచడంలోనూ, నర్సరీ అభివృద్ధి చెందడంలోనూ కూలీలు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. కానీ వీరికి వేతనాలు పెంచాలని, ప్రతీరోజు కూలీ రూ. 600 చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ పౌకర్యం, ప్రతీనెల 5వ తేదీన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసి నాయకులు ఆనంద్‌తో పాటు నర్సరీ కూలీలు పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

బెజ్జూర్,ప్రభాతవార్త:




బెజ్జూర్ మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమంతో పాటు పాఠశాలలో సోమవారం 47వ వార్షికోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం రాత్రి విద్యార్థులు చేసిన నృత్యాలు, లఘు నాటికలు, ఉపన్యాసాలు, వీక్షకులను ఎంతో ఆలరించాయి. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులు ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులైన ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు, గురుకులకు మంచి పేరు తీసుకురావాలని ఏటీడీవో కమర్ హుస్సేన్, ప్రధానోపాధ్యాయుడు పార్థీరాం, విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి పంద్రం పుష్పలత, ఎస్ఎంసి చైర్మన్ లక్ష్మి, గిరిజన ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు జావీద్ అలీఖాన్, మహేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాలుర ఆశ్రమపాఠశాల 30వ వార్షికోత్సవం

సిర్పూర్(టి),ప్రభాతవార్త:



సిర్పూర్(టి) మండల కేంద్రంలో బాలుర ఆశ్రమ పాఠశాలలో 30వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లక్ష్మణ్ ఆమ్లాడుతూ విద్యార్థులు కృషి పట్టుదల సమయపాలన విజయానికి ముఖ్య సూత్రాలని పేర్కొన్నారు. తన మీద తమకు నమ్మకం ఏర్పడినప్పుడే అనుకున్నది సాధించగలుగుతామని తెలిపారు. పరీక్షల్లో ఎలాంటి జంకు లేకుండా పరీక్షలు రాయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మణ్, ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తొలిమెట్టు రికార్డుల పరిశీలన

కెరమెరి ,ప్రభాతవార్త:



మండలంలోని నూడ ప్రాథమిక పాఠశాలలను, తొలిమెట్టు రాష్ట్ర స్థాయి పరిశీలన బృందం సభ్యులు సంతోష్, విద్యాసాగర్ మంగళవారం సందర్శించారు. పరిశీనలో భాగంగా విద్యార్థులు తరగతుల వారిగా తొలిమెట్టు రికార్డులను ప్రతి నెల చివరన నిర్వహిస్తున్న మాస పరీక్ష పేపర్లను పరిశీలించారు. విద్యార్థుల వారిగా సాధించిన అభ్యాసన ఫలితాలను తెలుసుకున్నారు. విద్యార్థుల తొలిమెట్టు కార్యక్రమం రిజిస్ట్రర్లు, వాటిటిలో నమోదు చేసిన వివరాలను వాస్తవంగా కల్గి ఉన్నాయో, లేదో అని పోల్చి చూశారు. తల్లిదండ్రులు, పోషక సమావేశ రిజిస్ట్రర్లను, తరగతుల వారిగా విద్యార్థులను విషయాలను అడిగి సమాధానాలు రాబట్టారు. పాఠశాలలపై సంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం ఉన్నత పాఠశాలలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు త్వరలోనే వార్షిక పరీక్షలు ప్రారంభం అవుతున్నాయని కాబట్టి విద్యార్థులను సంసిద్ధత గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యారులకు గణితం, భైతిక రసాయన శాస్త్రాలకు సంబంధించి ఏయే పాఠ్యాంశాల నుండి ఏయే ప్రశ్నలు వస్తాయి, సులభంగా మార్కుల సాధనకు ఎలా సిద్ధంకావాలో పాఠ్యాంశాల వారిగా వివరించారు. వీరి వెంట మండల ప్రత్యేక అధికారి ప్రకాష్ ఉన్నారు.

# జిల్లాలో పోషణ్ పక్వాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :



జిల్లాలో చేపట్టిన పోషణ్ పక్వాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషిచేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయితో కలిసి జిల్లా మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పోషన్ పక్వాన్ కార్యక్రమం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 20 నుండి ఏప్రిల్ 3వ తేదీ వరకు అంగన్వాడీ కేంద్రాలలో చేపడుతున్న పోషన్ పక్వాన్ కార్యమ్రాన్ని విజయవంతం చేసేందుకు సంబంధిత అదికారులు సమన్వయంతో కృషిచేయాలని తెలిపారు. అంనగ్‌వాడీ కేంద్రాలలో పిల్లల ఆరోగ్య పరిస్థితిలను సమీక్షించి పామ్,మామ్ కార్యక్రమాన్ని చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవలాని, మార్చి మాసాంతంలోగా ప్రక్రియ పూర్తిచేయాలని తెలిపారు. కార్యక్రమ నిర్వహణపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని, నిధులలో నిర్లక్ష్యం అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రత్నమాల, జిల్లా సంక్షేమ అధికారి సావిత్రి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రామకృష్ణ, ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, సీడీపిఓలు సూపర్‌వైజర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాత్రుల్లో కరెంట్ పోతే అంతే...

**-తలమడుగు ఆస్పత్రిల్లో రోగులకు కరెంట్ కష్టాలు**
**-ఫోన్లు లేని వారు చీకట్లోనే**
**-ఇన్వెటర్ లేక ఇబ్బందులు**





ఆదిలాబాద్, ప్రభాతవార్త:

తలమడుగు మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రలో రాత్రి సమయంలో కరెంట్ పోతే అంతే సంగతులు. ఆస్పత్రికి వచ్చిన రోగులు పరిస్థితి చాలా ఘోరంగా మారింది. కరెంట్ ఉన్నప్పుడు అంత బాగానే ఉంటుంది. కానీ కరెంట్ పోయాక ఇన్వెటర్ లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు వాపోతున్నారు. గత కొన్ని సంవత్సరాల కిందట ఇన్వెటర్‌తో కొంతకాలం నడిచిన గత రెండు సంవత్సరాల నుంచి సరిగ్గా పని చేయడం లేదు. ఇన్వెటర్ కేవలం చిన్నారులకు టీకాలు పెట్టే ఫ్రీజ్, ఒక ఫ్యాను ఒక లైటు , వీటికే సహకరిస్తుంది. మిగితా వాటికి దేనికి సహకరించలేదు. గత రెండు సంవత్సరాలుగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. గర్భిణులు ఉండే గదుల్లో రాత్రి సమయంలో కరెంట్ పోతే వారి పరిస్థితి చాలా ఘోరంగా మారుతుంది. ఇప్పుడు వేసవి కాలం ఫ్యాన్ లేకపోతే ఉండనే రాదు. ఈ సమస్యను స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోని మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక కొత్త ఇన్వెటర్ పెట్టిస్తే రాత్రి సమయాల్లో ఎంతగానో ఉపయోగపడుతుందని రోగులు అంటున్నారు. రాత్రి సమయంలో కరెంట్ పోతే ఏదైనా అనారోగ్యం బాలేక ఆస్పత్రికి వచ్చి రాత్రిలో ఉన్నకూడా కరెంట్ లేకపోతే వాళ్ల పడే ఇబ్బందులు వల్ల వారి దగ్గర ఉన్న మొబైల్ ఫోన్ల టార్చ్ లైట్‌లో ఆన్ చేసుకొని ఉంటున్న పరిస్థితి అక్కడ నెలకొంది. ప్రతి రోజు కరెంట్ పోదు కానీ కరెంటు పోయినప్పుడు రోజు మధ్యాహ్నం సమయంలో కూడా గర్భిణులకు స్కానింగ్ పరీక్షలు చేయడానికి కరెంట్ అవసరం. ఆసమయంలో కూడా కరెంట్ లేకపోతే ఇన్వెటర్ సహాయ పడుతుంది. ఇటువంటి పరిస్థితులను గత రెండు సంవత్సరాల నుంచి ఎదుర్కొంటున్నారు. ఇప్పటి వరకు ఏ అధికారులు ఏ ప్రజాప్రతినిధులు పట్టించుకున్నా దాఖలలు లేవు. ఇప్పటికైనా ఎవరో ఒకరు ప్రజల కోసం ఆలోచించి ఆరోగ్యవంతంగా ఉంచే ఆస్పత్రికి ఇక ఇన్వెటర్ సదుపాయాన్ని చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# విద్యార్థులు మంచి పేరు తెచ్చుకోవాలి

**- ఎంపీపీ తుల శ్రీనివాస్**

బోథ్, ప్రభాతవార్త:

విద్యార్థులు అందరూ కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులై తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకు వచ్చి బంగారు భవిష్యత్తుకు చేరుకోవాలని ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం భారత రాజ్యాంగ రూప కర్త భారత రత్న అవార్డు గ్రహీత బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ఎంపీపీ తుల శ్రీనివాస్, వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బోథ్ మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. బోథ్ మండలంలోని అన్ని పాఠశాలలో అంబేద్కర్ జీవిత చరిత్రపై వ్యాస రచన పోటీలు విడివిడిగా ఏర్పాటు చేసి (6,7,8 తరగతుల వారికి కలిపి 9,10 తరగతుల వారికి కలిపి) వారిలో మొదటి ర్యాంక్‌ను నిర్ణయించి బహుమతులను సొసైటీ తరపున విద్యార్థులకు ప్రదానం చేశారు. మండలంలో పదో తరగతి పరీక్షల్లో మొదటి ర్యాంకు సాధించిన వారికి 10వేలు, రెండవ ర్యాంకు రూ.5వేలు, మూడో ర్యాంకు రూ.3వేల తుల శ్రీనివాస్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా బహుమతిగా అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో తుల శ్రీనివాస్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు, ఎంఈఓ, అఖిల్ అభిలాష్, హరీశ్, సభ్యులు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



# చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యవంతులు

ఉట్నూర్, ప్రభాతవార్త:



చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చని సీడీపీఓ వినూత్న అన్నారు. మంగళవారం ఉట్నూర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్, పోషణ పక్షంలో భాగంగా కిషోర్ బాలికలకు స్థానిక ఏకలవ్య ఫౌండేషన్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈసం దర్భంగా సీడీపీఓ మాట్లాడారు. చిరు ధాన్యాలతో పిండి పదార్థాలతో పాటు ప్రోటీన్లు, పీచు పదార్థం, ఇనుము, క్యాల్షియం వంటి సూక్ష్మ పోషకాలు అధికంగా ఉంటాయని తెలిపారు. సంపూర్ణ ఆరోగ్యానికి వీటిని ఆహారంలోఒక భాగం చేసుకోవాలని సూచించారు. పోషణ పక్షంలో భాగంగా చిరుధాన్యాలు వాటి ఉపయోగాలు గురించి వివరించారు. అలాగే కిషోర్ బాలికలలో రక్తహీనతను పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. చిరుధాన్యాల వల్ల ఉపయోగాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతకు తగిన జాగ్రత్తలను పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో దంతన్‌పల్లి పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ అనురాధ, ఆర్‌సీఓ గంగాధర్, సూపర్‌వైజర్ సంధ్యారాణి, కో ఆర్డినేటర్ పురుషోత్తం, ప్రిన్సిపల్, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు చేరాలి

తాంసి, ప్రభాతవార్త:



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు చేరాలని ఆ కళాశాల అకాడమిక్ కో ఆర్డినేటర్ కొత్తపల్లి రఘునాథ్ కోరారు. మంగళవారం తాంసి మండల కేంద్రంలో క్యాన్వర్సింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్ శాంతినగర్‌లోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో సకల సదుపాయాలు ఉన్నాయని తెలియజేశారు. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, టాస్క్‌తో పాటు జిల్లాలో న్యాక్(బి) గ్రేడ్ గుర్తింపు గల ఏకైక కళాశాల గవర్నమెంట్ సైన్స్ డిగ్రీ కళాశాల అని తెలిపారు. ఆయనతో పాటు పీడీ అనిత, లెక్చరర్ రాజ్‌కుమార్ ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యాంనాయక్ కోటి రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా పేదింటి ఆడబిడ్డకు మేనమామగా చేసే ప్రతి పని ప్రజా మేలుకొసమే అన్నారు. కార్యక్రమంలో ఉట్నూర్ మండల ఎంపీపీ పంద్రా జైవంత్‌రావు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## స్వామివారిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఎంతో పవిత్ర దివ్యక్షేత్రం తిరుపతి దేవ స్థానంలో శ్రీ వెంకటేశ్వర స్వామిని మంగళవారం ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ ఎంపీపీ గోవర్ధన్ దర్శించుకున్నారు. అనంతరం మొక్కలు తీర్చుకున్నారు. స్వామి వారి దివ్య ఆశీస్సులతో ఆదిలాబాద్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించాలని కోరారు.

## దళిత సంఘ భవనం మంజూరు చేయాలి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



దళిత సంఘ భవనం మంజూరు చేయాలని జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్‌ను దళిత నాయకులు కోరారు. మంగళవారం జడ్పీ చైర్మన్ నివాసంలో రాథోడ్ జనార్ధన్‌ను ప్రబుద్ధనగర్ కాలనీకి చెందిన దళిత సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి తమకు సంఘ భవనం మంజూరు చేయాలని విన్నవించారు. జడ్పీ చైర్మన్ స్పందించి త్వరలో మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఇందులో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మాజీ మండల అధ్యక్షులు సోన్ కాంబ్లే మనోహర్, బీఎస్పీ జిల్లా కార్యదర్శి మీర్జా అరిఫ్‌బేగ్, నాయకులు సర్వదే బాలాజీ, బాలేరావ్, రాష్ట్రపాల్, గాయక్‌వాడ్ అనిల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## శిశు మందిర్ పాఠశాల వార్షికోత్సవానికి విరాళం

నేరడిగొండ, ప్రభాతవార్త:



మంగళవారం మండల కేంద్రంలోని శిశు మందిర్ పాఠశాల నిర్వహించిన వార్షికోత్స వానికి నేరడిగొండ ఉప సర్పంచ్ ఏలేటి దేవేందర్‌రెడ్డి తనవంతు సహాయంగా అన్నదాన కార్యక్రమా నికి రూ.5వేలు ప్రధానో పాధ్యాయురాలు మీనాకు అందజేశారు. ఈకార్యక్రమంలో అనిల్, రవి, బంటి తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని నిరాల గ్రామంలో స్వర్గీయ పందిరే జనార్ధన్ వీఆర్ఏ స్మారక క్రికెట్ పోటీలను మంగళవారం ఎమ్మెల్యే జోగురామన్న ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రికెట్ పోటీలను ప్రారంభించారు. అనంతరం ఐదు లక్షలతో వ్యవసాయంతో నిర్మించే కబ్రస్తాన్‌కు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ డీసీసీబీ చైర్మన్ భోజారెడ్డి, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్‌రెడ్డి, నిరాల సర్పంచ్ చౌదరి సునంద ప్రభాకర్, వీఆర్ఏ గంగా ప్రసాద్‌లతో పాటు ఆయా గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పట్టుదలతో చదివి ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలి

మొదటి పేజీ తరువాయి...



మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ప్రతిభా ప్రోత్సాహక పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించిన అభినందన, ప్రోత్సాహక కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేటి పోటి ప్రపంచంలో రాణించేలా విద్యార్థులకు సన్నద్ధం చేసేందుకు జిల్లా అదనపు కలెక్టర్ బి.రాహుల్ ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వ, జిల్లా పరిషత్, కస్తూరిభా, ఆదర్శ పాఠశాలలో 10వతరగతి విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతిభా ప్రోత్సాహక పరీక్ష నిర్వహించడం అభినందనీయమని, ఈ పరీక్ష విద్యార్థులకు తాము ఎక్కడ చదువుతున్నామనేది ముఖ్యం కాదని, ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించేందుకు పటుటదలతో కృషి చేయాలని, తాను ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని గుర్తు చేసుకున్నారు. విద్యార్థులకు ఈ నెల 11న నిర్వహించిన ప్రతిభా ప్రోత్సాహక పరీక్ష భవిష్యత్తులో జరిగే పోటి పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ చూపిన ముగ్గురు విద్యార్థులకు ఉచిత విద్య అందించేందుకు అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్ వారు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 10 మంది విద్యార్థులకు ప్రతిభా ప్రోత్సాహక పురస్కారాలను అందజేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిభా ప్రోత్సాహక పరీక్ష ద్వారా అత్యుత్తమ ప్రదర్శన చూపిన 10 మంది విద్యార్థులకు ప్రతిభా ప్రోత్సాహక పురస్కారములు అందజేశారు. జిల్లా స్థాయిలో మొదటి 3 స్థానాలలో నిలిచిన ముగ్గురు విద్యార్థులకు వారు ఎంపిక చేసుకున్న రెండు సంవత్సరాల ఇంటర్మీడియట్ విద్యను పూర్తి ఉచితంగా చదివించడానికి అవినాష్ కాలేజ్స్ ఆఫ్ కామర్స్ -హైదరాబాద్ వారు ముందుకు వచ్చారని వారి సంబంధిత సంస్థలో అడ్మిషన్ పూర్తి ఉచితంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని విద్యార్థులు ఇదే స్ఫూర్తితో పటుట్టలతో చదివి విద్యలో రాజణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ వెంకటేశ్వర్లు, అవినాష్ కాలేజ్స్ ఆఫ్ కామర్స్ ప్రొఫెషనల్ కోర్సెస్ హెడ్ డా।సాయి కుమార్, డైరెక్టర్ సంతోష్, జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం కార్యదర్శి భీంరావు, సహాయ కార్యదర్శి దేవసాని కుమారస్వామి, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు, వివిధ పాఠవాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్, కమీషనర్

***కాగజ్‌నగర్, ప్రభాతవార్త :***

కాగజ్‌నగర్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తా నుండి రాజీవ్‌గాంధీ చౌరస్తా వరకు బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, మున్సిపల్ కమీషనర్ అంజయ్యలు పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ కోటిరూపాయల నిధులతో ఇటీవల సిర్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేరు కోనప్పతో కలిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందని, రోడ్డు పనులను త్వరగా పూర్త అయ్యేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించడంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రోడ్డు పనులను పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణంతో గత కొంతకాలంగా ప్రజలు దూమ్ము,దూళితో పడి కష్టాలు తీరను న్నాయని అన్నారు. రోడ్డు పనులను ప్రజలకు ఇబ్బంది కల్గకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారి వెంట ప్రజలు నిత్యం రాకపోకలు కొనసాగిస్తున్నారని రోడ్డు పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని వారన్నారు. వారి వెంట మున్సిపల్ అధికారులు బంగారు



శ్రీనివాస్, రఫీక్,క్రాంతి,సిబ్బంది ఉన్నారు.

## డీలర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

***దహెగాం, ప్రభాతవార్త,***



మండలంలోని కుంచవెల్లి గ్రామ రేషన్ డీలర్ రౌతు శ్రీనివాస్ మాతృమూర్తి రౌతు లచ్చుంబాయి మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో మంగళవారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి ధైర్యం చెప్పారు. అనంతరం గుండె ఆపరేషన్ చేయించుకున్న మాజీ ఎంపిటిసి జిల్లాల గంగాధర్ గౌడ్‌ను ఎమ్మెల్యే తన ఇంటికెళ్లి పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

## చిరుదాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు

***నర్సింహులపేట, మార్చి 28, ప్రభాతవార్త***



చిరు ధాన్యాలు చిన్న,పెద్ద తేడా అనేది లేకుండా ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని మండలంలోని ముంగిమడుగు సర్పంచ్ మేర్గు శంకర్‌గౌడ్, ఎంపిటీసి గుగులోతు రవినాయక్ అన్నారు. సోమవారం ముంగిమడుగు గ్రామంలో మహిళా శిశు మాసోత్సవాలను పురష్కరించుకుని అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన చిరుధాన్యాల ప్రధర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సూఫర్‌వైజర్ విజయ, అంగన్‌వాడీలు చంద్రకళ,ఏఎన్‌ఎం నాగలక్ష్మి, ఉపసర్పంచ్ సహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

***ఉట్నూర్, ప్రభాతవార్త:***



ఉట్నూర్ మండలంలోని సాలేగూడలోని ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరిబాయి హాజరయ్యారు. ఈసందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతో పాటు వారి వారి సృజనాత్మకను వెలికి తీయడానికి ఇలాంటి వార్షికోత్సవ కార్యక్రమాలు గొప్ప అనువైన వేదిక అని అన్నారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు తిలకించి ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. పాఠశాల సిబ్బంది ఈశ్వరిబాయిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉట్నూర్ ఎంపీపీ పంద్రం జైవంత్‌రావ్, పీవీటీజీ ఏపీఓ ఆత్రం భాస్కర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోతిరాం,ఉపాధ్యాయులు శంకర్, ఎస్‌ఆర్‌పీ జంగు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఔషధ కిట్‌ల పంపిణీ

***నాంపల్లి, మార్చి 28 ప్రభాతవార్త***

మండల పరిధిలోని రాందాస్‌తండాలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు ఇందిర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వాతరోగం, కీళ్ల నొప్పులకు, మధుమేహం, గర్భకోశ వ్యాధులకు, స్త్రీలకు సంబంధించిన రోగాలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రజలందరికీ ఉచిత ఆయుష్ ఆరోగ్య కరదీపికలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర పంచ్ మెగావత్ నీల, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

***మంచిర్యాల, ప్రభాతవార్త***



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడుత కంటి వెలుగు శిబిరాన్ని మంచిర్యాల నియోజకవర్గంలోని నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డు నెంబర్ 6లో మంగళవారం ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ నయనానందకరంగా ఉండాలన్నది రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసిఆర్ ధ్యేయమని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి కంటి చూపు సమస్యలు లేకుండా చేయాలన్నదే లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న వాతవరణ పరిస్థితులు, మనం తినే రసాయన ఎరువులతో కూడుకున్న ఆహార పదార్థల వల్ల కంటి సమస్యలె ఎదురయ్యే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకోవాలని దివాకర్ రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, పట్టణ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్షం కార్యక్రమంపై అవగాహన

***కౌటాల, ప్రభాతవార్త,***



మండలంలోని ముత్తంపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పోషన పక్షంలో భాగంగా మిలేట్ల గురించి కిషోర్ బాలికలలో, గర్భిణులలో రక్తహీనత గురించి వివరించడం జరిగింది. ప్రతీ ఒక్కరు తమ దినచర్యలో భాగంగా చిరుధాన్యాలు వాడాలని దానితో మన శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తాయని ఎంపీపీ విశ్వనాథ్ తెలిపారు. చిరుధాన్యాల ప్రాముఖ్యతను ప్రతీ ఒక్కరు తెలియని వారికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ వెంకటేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నానాజీ, హెల్త్ సూపర్‌వైజర్ పావని, ఐసీడీఎస్ సూపర్ వైజర్ సఖిరా బేగం, ఏఎన్‌ఎం, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణీలు కిశోర బాలికలు, తల్లులు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## పరిశుభ్రత పచ్చదనంపై అవగాహన సదస్సు

***సిర్పూర్(టి), ప్రభాతవార్త :***



సిర్పూర్ మండలంలోని టోంకిని లక్ష్మీపూర్ గ్రామ పంచాయతీలలో స్వచ్ఛ భారత్ గ్రామీణ టీం సర్వే చేయడం జరిగింది. ఈ సర్వేలో జిల్లా కోఆర్డినేటర్ ఫణి ఆధ్వర్యంలో కౌటాల, సిర్పూర్ మండలాల కార్యదర్శులు గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఖాళీ స్థలాల్లో మలవిసర్జన చేయరాదని ప్రభుత్వం అందిస్తున్న మరుగుదొడ్లను ప్రజలు నిర్మించుకోవాలని తెలిపారు. ప్రజలు కుండీలలో తడి చెత్త పొడి చెత్తను కుండీలలో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేశ్వర్, ఎంపీఓ మహేందర్, ఈవో కృష్ణమూర్తి, సర్పంచ్ స్వప్నరాందాస్ పిప్రె గ్రామ పంచాయతీ కార్యదర్శులు 35 మంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 25 మంది గైర్హాజరు

***కౌటాల, ప్రభాతవార్త :***

ఇంటర్మీడియెట్ వార్షి పరీక్షల్లో భాగంగా మంగళవారం 25 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు సీఎస్ స్వరూప తెలిపారు. మొత్తం 329 మంది గాను 25 మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 304 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు తెలిపారు.

# దిలావర్‌పూర్‌లో పోలీసుల కార్డెన్‌సెర్చ్

ఖానాపూర్, ప్రభాతవార్త :

ఇటీవల జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఖానాపూర్ సీఐ నారాయణ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ఖానాపూర్ మండలంలోని దిలావర్‌పూర్ గ్రామంలో మంగళవారం కార్డెన్‌సెర్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు లేని 70 టూ వీలర్లను, 10 ఆటోలను సీస్‌చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు. ప్రజలందరూ



స్నేహభావంతో ప్రశాంత వాతావరణంలో ఉండాలని, పోలీసులకు ప్రజలు అందించే సహకారంతోనే సంఘ వ్యతిరేక మూకను మరింత సమర్థ వంతంగా అణచివేయగలమన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసుశాఖ నిర్వహించే ఆకస్మిక తనిఖీలు నేరగాళ్లను అదుపు చేసేందు కేనని, ప్రజలకు ఇబ్బంది కలిగించ చేవి కాదన్నారు. తనకు తెలియ కుండానే మన చుట్టుపక్కల సంఘ విద్రోహులు నివాసం ఉండే అవకాశం ఉందన్నారు. వారిఆట కట్టించే క్రమంలోనే పోలీసుల ఆకస్మిక తనిఖీలు ఉంటాయని తెలిపారు. వాహనదారులు తప్పకుండా సరైన ధృవపత్రాలు కలిగి ఉండి, రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనం నడపాలని అన్నారు. ఇందులో కడెం, ఖానాపూర్, పెంబి మండలాల ఎస్సైలు, మూడు మండలాల పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో గులాబీ జెండా ఎగురవేయాలి

## -ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు

తాంసి, ప్రభాతవార్త:

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎంతో కష్టపడి పని చేసి తెలంగాణ రాష్ట్రం సాధించి రెండు సార్లు తెలంగాణ రాష్ట్రంలో గులాబీ జెండా ఎగుర వేశారని, మళ్లీ గులాబీ జెండా ఎగుర వేయాలని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. మండలంలోని అంబుగావ్ గ్రామంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలలో భారీ బైక్ ర్యాలీతో బోథ్ శాసన సభ్యులు రాథోడ్ బాపురావు హాజరయ్యారు. ముందుగా గ్రామంలోని కొమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సభలో మాట్లాడుతూ ముందుగా కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని మొత్తం గులాబీమయం చేసినందుకు కార్యకర్తలను అభినందించారు. ఎలాంటి కష్టాలు ఉన్న అండగా ఉంటామన్నారు. తాంసి మండలంలోని కప్పర్ల గ్రామానికి చెందిన 40 మంది యువకులు ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణలో 60లక్షల సభ్యత్వం ఉన్న ఏకైన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మనం అందరం చురుగ్గా పని చేసి దేశ రాజధాని ఢిల్లీలో గులాబీ జెండా ఎగురవేయాలని అన్నారు.



గ్రామ అధ్యక్షులు కార్యకర్తలు మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్, బీజేపీ దేశాన్ని భ్రష్టు పట్టించారని, దేశ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, దేశానికి కేసీఆర్ అవసరం ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మంజుల శ్రీధర్‌రెడ్డి, బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, మండల కన్వీనర్ తారుడి అరుణ్ వైస్, ఎంపీపీ రఘు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ధనుంజయ్, రైతు బంధు అధ్యక్షులు గోవర్ధన్‌రెడ్డి, సర్పంచులు యశ్వంత్ కృష్ణ, వెంకన్న సంజీవరెడ్డి, భరత్, గజానంద్, తలమడుగు టీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ తోట వెంకటేష్, నాయకులు రమణ, రజనీకాంత్, శ్రీనివాస్, దేవదాస్‌తో పాటు ఆయా గ్రామాల, నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు, యువత క్రీడల్లో ముందుండాలి

## మన అలవాట్లే మన జీవితాన్ని నిర్ధేశిస్తాయి

## జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్

పెంచికల్‌పేట్, ప్రభాతవార్త:

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ డివిజన్‌పెంచికల్‌పేట్‌లో మండల స్థాయి వాలీబాల్ పెంచికల్‌పేట్ మండల పోలీస్‌ల ఆధ్వర్యంలో మంగళవారం పోలీసస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్ ఐపీఎస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు ఆటలు కూడా జీవితానికి ఎంతో అవసరమని, విద్యార్థులు, యువత క్రీడల్లో రాణించాలని తెలిపారు. శారీరక ఆరోగ్యానికి క్రీడలు దోహదపడతాయని అన్నారు.



ఆటల్లో గెలుపు, ఓటములు సహజమని, పోటీలలో పాల్గొనడం ముఖ్యమని అన్నారు. గెలుపు ఓటముల కంటే జట్టు సహకారం ముఖ్యమని, క్రీడలు మనలో దాగి ఉన్న శక్తి సామర్థ్యాలను పోరాట పటిమను వెలికి తీస్తాయన్నారు. మన అలవాట్లే మన జీవితాన్ని నిర్ధేశిస్తాయని, యువత చెడు అలవాట్లకు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రీడలు, వ్యాయామం, ఒత్తిడి అలసటకు లోనువకుండా దోహ దపడ తాయని అన్నారు. కష్టపడితే క్రీడల్లోనూ, ఏవృత్తిలోనైనా ఫలితం ఉంటుందన్నారు. క్రీడలు మనలోని నాయకత్వ లక్షణాలను తట్టి లేపడంతో పాటు టీమ్ స్పిరిట్, ఐక్యమత్యాన్ని పెంచుతాయన్నారు. క్రీడల్లో పాల్గొనే వారు శారీరకంగా, మాన సికంగా దృడంగా ఉంటారన్నారు. క్రీడలు మానిసిక స్థైర్యాన్ని, ఆత్మ విశ్వాసాన్ని పెంచుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌పి కరుణాకర్, సీఐ నాగరాజు, ఎంపీడీఓ గంగాసింగ్, తహసీల్దార్ సరిత, ఎస్ఐ విజయ్, స్థానిక పరిషత్ పాఠశాల హెచ్ఎం భాను ప్రకాష్, ఆశ్రమ పాఠశాల హెచ్ఎం అశోక్, పీఈటీలు, మండల సర్పంచ్‌లు జాజిమొగ్గ శ్రీనివాస్, ఉపాసి సంజీవ్, చంద్రమౌళి, పాలే సుధాకర్, తోరే కళావతి, ఎంపిటిసి రాజయ్య, దహెగాం ఎస్ఐ సనత్‌కుమార్, విద్యార్థులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బాసర అమ్మవారి ఆలయ హుండీ ఆదాయం రూ.29,44,395

ముధోల్, ప్రభాతవార్త :



బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ హుండీ ఆదాయం కానుకలను మంగళవారం అధికారులు లెక్కించారు. హుండీల ద్వారా నగదు రూపంలో రూ. 29,44,395 సమకూరినట్లు ఆలయ ఈవో విజయరామారావు తెలిపారు. ఇందులో మిశ్రమ బంగారం 102 గ్రాములు, మిశ్రమ వెండి 1 కిలోల 060 గ్రాములు, విదేశీ కరెన్సీ నోట్లు 4 వచ్చాయని పేర్కొన్నారు. 28 రోజుల హుండీ ఆదాయాన్ని లెక్కించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం, యూనియన్ బ్యాంక్, బాసర ఎస్సై మహేష్, పోలీసు సిబ్బంది, హోంగార్డులు, వాగ్దేవి సొసైటి సభ్యులు, శివరామకృష్ణ భజన మండలి సేవా సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పథకాలపై చర్చలు జరపాలి

## -ఎమ్మెల్యే జోగురామన్న

జైనథ్, ప్రభాతవార్త:



రానున్న ఎన్నికల నేపథ్యంలో గ్రామ కమిటీలు కీలకమవుతాయని గ్రామ గ్రామాలలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కుటుంబంలో చర్చించుకునేలా ప్రచారం చేయాలని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. మండలంలోని నిరాల గ్రామంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఎమ్మెల్యే జోగురామన్న ముఖ్య అతిథిగా పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మొదట గ్రామస్తులు మంగళహారులతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ రానున్న ఎన్నికల నేపథ్యంలో గ్రామ కమిటీల కీలకమవుతాయని, ప్రతి ఒక్కరూ అందుకు సంసిద్ధంగా ఉండాలని సూచించారు. 9ఏండ్ల పాలనలో టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలలో చేర్చాలని, వారితో చర్చించాలన్నారు.ఇప్పటి వరకు మండలంలో 19 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ అందించిన ఘనత టీఆర్ఎస్ గద్దెలను ఏర్పాటు చేసి జెండాలను ఎగరవేయాలని పేర్కొన్నారు.రానున్న ఎన్నికల నేపథ్యంలో గ్రామ కమిటీలు కీలక భాగస్వామ్యం వయస్సు సిద్ధంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, జైనథ్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి,రైతు సమన్వయ జిల్లా అధ్యక్షులు రోకండ్ల రమేశ్, జైనథ్ మార్కెట్, వైస్ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్, మొట్టు ప్రహ్లాద్, నాయకులు పి. వెంకట్‌రెడ్డి, జైనథ్ గ్రామ సర్పంచ్ డి. దేవన్న, నిరాల సర్పంచ్ చౌదరి సునంద ప్రభాకర్, నాయకులు దిలీప్ ఉరాడే, గడ్డం జగదీష్‌రెడ్డి, పి.గణేష్ యాదవ్ పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాల నిర్ధేశిత లక్ష్యాలను పూర్తి చేయాలి

## -జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల నిర్ధేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్, ట్రైనీ కలెక్టర్ గౌతమి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి బి.శేషాద్రి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటెశ్వర రావుతో కలిసి జిల్లా అధికారులతో జిల్లాలో కొనసాగుతున్న వైకుంఠధామం, పన్ను వసూలు, బృహత్ పల్లెప్రకృతి వనాలు, నర్సరీలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, పారిశుద్ధ్యం, ఉపాధిహామీ, శ్రీనిధి, ఎన్‌పిఎ., బ్యాంక్ లింకేజ్ పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తుందని, ఈ క్రమంలో జిల్లాలో కొనసాగుతున్న పనుల లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. తెలంగాణకు హరిత హారం కార్యక్రమంలో భాగంగా ఆర్థిక సంవత్సరానికిగా 3ను నిర్ధేశించిన లక్ష్యాలను సాధించే విధంగా అనుగుణంగా మొక్కలను నర్సరీలో సిద్ధం చేయాలిన తెలిపారు. క్రీడా రంగాన్ని



ప్రోత్సాహించే దిశగా ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ క్రీడా ప్రాంగాణల ఏర్పాటులో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని, క్రీడా సంబంధిత సామాగ్రి వస్తువలను సమకూర్చాలని, భూ సమస్యలు ఏర్పడిన చోట పరిష్కరించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. గ్రామాలలో బహజరంగ మల, మూత్ర విసర్జన రహిత జిల్లాగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా మరుగదొడ్ల ఏర్పాటుపై పెండింగ్లో ఉన్న ప్రతిపాదనలను త్వరగా సిద్ధం చేయాలని తెలిపారు. శ్రీనిధి, బ్యాంక్ లింకేజ్ పనులతో పాటు ఎన్‌పిఎ లక్ష్యాలను 100 శాతం పూర్తి చేసే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు. అదనపు ప్రోగ్రామ్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.